పాఠశాలల్లో ఎంఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతంపల్లి, టి.కమ్మపల్లి, కొత్తపేట ఉన్నత పాఠశాలలను మంగళవారం జగనన్న విద్య కానుకులపై చిట్వేలి మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న జగనన్న విద్య కానుకులపై పాఠశాలలను ఆకస్మిక తనిఖీ నిర్వహించామని పేర్కొన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులకు పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, తదితర వాటిపై క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు రాసిన నోట్ బుక్స్, వర్క్ బుక్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న విద్యా కానుకులపై ఎటువంటి అవకతవకలు జరిగినా సహించబోమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, కె.సబితా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఒ

హామీలు అమలు చేయాల్సిందే

- పనికితగ్గ వేతనమివ్వాలి
- మున్సిపల్ కార్మికుల నిరసనలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. పట్టణాలు, నగరాలు పరిశుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న దళిత, గిరిజన, బలహీనవర్గాలకు చెందిన మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులకు జగన్ హామీ మేరకు సమానపనికి సమాన వేతనం, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ నెల 27 28వ తేదీలలో తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాల సుందరీకరణ, అమృత పట్టణాలు, స్వచ్ఛభారత్ వంటి ఆకర్షణీయమైన పేర్లు పెట్టి కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నాయి తప్ప మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను గాలికొదిలేస్తున్నాయని పేర్కొన్నారు. చాలీ చాలని వేతనాలతో కుటుంబాలు గడవక అవస్థలు పడుతున్నా పట్టించుకునే దిక్కు లేదని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో కాంట్రాక్టు-అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామన్న వాగ్దానాలను నాలుగేళ్లుగా తుంగలో తొక్కారన్నారు. హామీలను అమలు చేయాలని కోరుతుంటే పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న వాగ్దానం అటకెక్కించారని పేర్కొన్నారు. 2022 జూలైలో జరిగిన సమ్మె సందర్భంగా ఇంజినీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న వాగ్దానం నేటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. దళారీ వ్యవస్థకు తమ పాలనలో స్థానం లేదన్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో క్లాప్ ఆటోలను దళారీలకు అప్పగించి క్లాప్ డ్రైవర్లకు జిఒ 07 ప్రకారం రూ 18,500 జీతం ఇవ్వకుండా కేవలం రూ.10 నుండి రూ.12 వేలు మాత్రమే ఇచ్చి శ్రమ దోపిడి చేస్తున్నారని విమర్శించారు. పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు, ఒపిఎస్ అమలు వాగ్దానానికి తూట్లు పొడిచారని తెలిపారు. సరెండర్ లీవులు, డిఎ బకాయిల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలపై స్పందించి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్ ఓబయ్య, టి.తిరుపలు, కె.తిరుపాలు, మధు, ప్రసాద్, లక్ష్మీ దేవి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు

తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో తప్పులులేని స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో కలెక్టర్ ఓటర్ జాబితా సవరణపై తహాశీల్దార్లు, బిఎల్‌ఒలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఎటువంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించాలన్నారు. దీని వల్ల ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందని చెప్పారు. ఇందుకు సంబంధించి బిఎల్‌ఒలు ఒకటికి రెండు సార్లు ఓటరు లిస్టు పరిశీలించి తప్పులు లేని ఓటర్ లిస్ట్ రూపకల్పనకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో ఓటర్ జాబితాకు సంబంధించిన కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో డుప్లికేట్ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహం అయ్యి వేరే ఊళ్లకు వెళ్లిన వారు, పునరావృతం అయిన పేర్లు వంటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఫారమ్ -6 ఫారమ్-7, ఫారమ్-8 పెండింగ్‌లు, అన్ ప్రాసెస్డ్ అప్లికేషన్లను ఎప్పటికప్పుడూ పూర్తి చేసి అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల వంటి అంశాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కొత్తగా ఓటు నమోదుకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18-19 వయస్సులో ఉన్న వారి జాబితాను తయారీకి ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని కళాశాలలో వారానికి రెండు రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను విధులను సక్రమంగా నిర్వహించాలని ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

ప్రజాశక్తి-పీలేరు

ఓటరు జాబితాకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అన్ని దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పీలేరు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో ఓటర్ జాబితాకు సంబంధించి పెండెన్సీ ఫామ్స్‌పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీలేరు మండలంలో ఓటర్ జాబితాకు సంబంధించిన పెండెన్సీ ఫామ్స్ ఎక్కువగా ఉన్నాయన్నారు. పెండెన్సీ ఫామ్స్ అన్ని రెండు రోజుల్లోగా క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బిఎల్‌ఒలు ఒకటికి రెండుసార్లు ఓటర్ల జాబితాను పరిశీలించి తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హంద్రీనీవా సుజల స్రవంతి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ, గుర్రంకొండ, కలికిరి, కె.వి.పల్లె, వాయల్పాడు, కలకడ తహాశీల్దార్లు ఖాజాబీ, భాగ్యలత, నరసింహులు, ఫిరోజ్ ఖాన్, ప్రదీప్, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

పేరుకుపోయిన చెత్తను చూపిస్తున్న జగన్మోహన్‌రాజు

ఇసుక పాలసీతో నిర్మాణ రంగం కుదేలు : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ఇసుక పాలసీ విధానంతో నిర్మాణ రంగం కుదేలైందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. మంగళవారం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జిఎంసి కల్యాణ మండపం16వ వార్డులో పర్యటిస్తూ భవన నిర్మాణ కార్మికులను పరామర్శించారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ఇసుక పాలసీ విధానం, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి రోడ్లపైనే చెత్తాచెదారం ఉండడంతో దుర్వాసనతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఏర్పడిందని తెలిపారు. తక్షణమే చెత్తకుండీలను ఏర్పాటు చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్లకు చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌రాజు, సీనియర్ నాయకులు జి.వి.సుబ్బరాజు, టిఎన్‌ఎస్‌ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, యువ నాయకులు నాగేంద్ర తులసి, వెంకటేష్ యాదవ్, ఎన్టీఆర్ కాలనీ హరి, సుధాకర్ పాల్గొన్నారు.

పంజాబ్ ఎన్‌సిసి క్యాంపులో 'మిట్స్' విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన ఎన్‌సిసి విభాగానికి చెందిన ఆరుగురు క్యాడెట్స్ పంజాబ్‌లోని రూప్నగర్‌లో జరిగిన ఏక్ భారత్ శ్రేష్ట భారత్ క్యాంప్‌లో పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. వారిలో మహేష్, ఆనంద్‌రెడ్డి, రేణుశ్రీ, షణ్ముఖరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, సిద్ధిరామిరెడ్డి 35 ఆంధ్ర బెటాలియన్, చిత్తూర్ నుంచి పంజాబ్‌కు వెళ్లినట్లు పేర్కొన్నారు. దేశ నలుమూల నుంచి ఈ కార్యక్రమానికి విచ్చేశారని, భారతదేశంలో "భిన్నత్వంలో ఏకత్వం" అనే భారతీయ భావజాలాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. ఇందులో క్యాడెట్స్‌కు దేశంలోని ప్రజలలో ఉమ్మడి గుర్తింపును పెంపొందించడానికి, సుసంపన్నమైన వారసత్వం మరియు సంస్కృతి, రాష్ట్రాల ఆచారాలు, సంప్రదాయాలను ప్రోత్సహించాలనే ధ్యేయంతో క్యాడెట్స్‌కు శిక్షణను అందజేశారన్నారు. ఈ క్యాడెట్స్‌ను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్, ఎన్‌సిసి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్ అభినందనలు తెలియజేసారు.

ఎన్‌సిసి విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

మత్స్యకారుల అభివృద్ధికి కృషి : గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి విశేష కృషి చేస్తుందని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహ న్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మత్స్యకారుల అభివృద్ధికి సందేశా న్నదిం చారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, మత్స్యశాఖ ఎడి సుస్మిత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపదను పెంచ డానికి, మత్స్యకారులకు వ్యాపారాలు సజావుగా చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోడానికి అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. మత్స్య కారవృత్తి పైనే ఆధారపడి జీవనం సాగించే వారికి ప్రభుత్వం అనేక రకాలుగా ఉపకరణాలను అందిస్తుందన్నారు. ఫిష్‌ఆంధ్ర పేరుతో లైవ్ ఫిష్‌ను వినియోగదారులకు సరసమైన ధరలకు అందించడం ద్వారా ఇటు వినియోగ దారునికి, అటు మత్స్యకారునికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి, భద్రతకు భరోసా నిస్తూ మత్స్య రంగంలో ఎదుర్కొటున్న సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 60 శాతం సబ్సిడీతో రూ.10 లక్షలతో డైలీ రెగ్యులర్ యూనిట్ షాపు నిర్వహించుకునేందుకు రూ.ఆరు లక్షల చెక్కును రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేటకు చెందిన మునెమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా మునెమ్మ అధికారులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఎడి రెడ్డయ్య, ఎఫ్‌డిఒలు మోహనకృష్ణ, సుబ్బనరసయ్య, విఎఫ్‌ఒలు, మత్స్య సహకార సంఘం సభ్యులు, పిఎంఎంఎస్‌వై లబ్ధిదారులు పాల్గొన్నారు.

మునెమ్మకు చెక్‌ను అందజేస్తున్న కలెక్టర్ గిరీష

విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూత : జెసి

ప్రత్యేక సహాయకులకు ట్యాబులు అందజేస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి - రాయచోటి

ప్రత్యేక అవసరాలు గల పిల్లల పిల్లల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత నిస్తోందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాలులో జిల్లా సమగ్ర శిక్ష సమ్మిళిత విద్య తరపున దృష్టి, వినికిడి, ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు, వారికి బోధించే ఉన్నత పాఠశాల ప్రత్యేక సహాయకులకు, ప్రతి మండలంలో ఉన్న భవిత కేంద్రాల సమగ్ర విద్య వనరుల వ్యక్తులకు జెసి ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెసిమాట్లాడుతూ దృష్టి, వినికిడి, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, స్పెషల్ స్కూల్ అసిస్టెంట్స్, ఐఇఆర్‌పిలకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం శుభపరిణామమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు డిజిటల్ పరీక్షా విధానం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినదన్నారు. డిజిటల్ విద్యను అందించడంలో, వారి విద్యా లక్ష్యాలను సంపూర్ణంగా పొందటానికి ట్యాబ్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సాధారణ విద్యార్థులతో సమానంగా తమ అభ్యసన స్థాయిని పెంచుకునేందుకు కృషి చేయాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో, భవిత కేంద్రాలలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు, ఐఇఆర్‌పిలకు ఎంతో విలువైన, ఉపయోగకరమైన ట్యాబ్‌లను ఇవ్వటం వల్ల విద్యార్థులను డిజిటల్ విద్యకు దగ్గర చేసే అవకాశాలు చాలా మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. 2022 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలలో స్క్రైబ్ లేకుండా ఆరుగురు పిల్లలు డిజిటల్ విధానంలో ఉత్తీర్ణులైనట్లు విద్యాశాఖ అధికారులు తెలియజేశారన్నారు. విభిన్న ప్రతిభావంతులు చక్కగా విద్యా ప్రమాణాలు పెంచుకుంటూ, ప్రభుత్వంచే ఏర్పాటు చేసిన అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలన్నారు. సాంకేతిక విద్యకు సంబంధించిన ఎంతో విలువైన ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఉన్న 30 భవిత కేంద్రాలు అందులో పని చేస్తున్న ఐఇఆర్‌పిలు, ఆయాలు, ఫిజియోథెరపిస్టులు, హై స్కూల్స్ స్పెషల్ ఎడ్యుకేటర్స్, ప్రత్యేక విద్యలో నైపుణ్యం ఉన్నవారు అందరూ జిల్లాలో ఉన్న ప్రతి దృష్టి వినికిడి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను సమ్మిళిత విద్యకు దగ్గర చేసే ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఇఒ శ్రీరామ్ పురుషోత్తం, సమగ్ర శిక్ష విద్యాశాఖ ఉపాధ్యాయులు, విభిన్న ప్రతిభావంతుల పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూ పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, సినీ నటుడు నారాయణమూర్తి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- భూ పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

భూమి లేని నిరుపేదలకు భూహక్కు కల్పించే దిశగా ప్రభుత్వం భూ పట్టాలు పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన భూ పట్టాల పంపిణీలో సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్యలతో కలసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ భూమిలేని దళిత, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు ఇప్పటికే అసైన్డ్, గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్ భూములు పొందిన వారికి సర్వ హక్కులు కల్పిస్తూ భూ యాజమాన్య హక్కు పత్రాలను ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. మండలంలో అసైన్‌మెంట్ పట్టాలకు సంబంధించి 249 మంది లబ్ధిదారులకు 374.11 ఎకరాలు, కుమ్మరి, మంగలి, మాదిగ తదితర ఇనాం భూములకు సంబంధించి 344 మంది లబ్ధిదారులకు 406.25 ఎకరాలను పట్టాలుగా ఇచ్చామని పేర్కొన్నారు. త్వరలో అసైన్మెంట్ రెగ్యులైరేషన్ ద్వారా లక్కిరెడ్డిపల్లె మండలంలోని 9 వర్తించిన గ్రామాలలో 3431 మంది లబ్ధిదారులకు 5409.34 ఎకరాలును పట్టాలుగా ఇవ్వనున్నట్లు చెప్పారు. చుక్కల భూములు, అసైన్డ్ భూములు, డికెటి భూములపై అసెంబ్లీలో తాను పలుమార్లు మాట్లాడానని తెలిపారు. అవన్నీ చట్టాల రూపంలో రావడం, ఫలితాలు అందుతుండడం సంతోషంగా ఉందన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు పట్టాలను అమ్ముకోవద్దని కోరారు. ఏదైనా ఇబ్బందులు ఎదురైతే బ్యాంకులలో తనఖా పెట్టుకోవచ్చునన్నారు. మండలంలోని పేదలకు 2 వేల పక్కా గృహాలను మంజూరు చేశామన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల తీవ్ర కరవు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వెలిగల్లు కాలువ ద్వారా మండలంలోని పలు చెరువులకు సాగునీరు అందించామన్నారు.

ఆర్.నారాయణమూర్తిని సత్కరించిన ఎమ్మెల్యే

సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తిని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య తదితరులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, తహాశీల్దార్ ఉదయ శంకర్ రాజు, డిప్యూటీ తహాశీల్దార్ రెడ్డెన్న, మండల ఉపాధ్యక్షుడు సమరశింహారెడ్డి, సుబ్బరాయుడు, వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రవి రాజు, జెసిఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సర్పంచులు వెంకటనారాయణరెడ్డి, బాబు, రమణయ్య, సిద్ధక నాగిరెడ్డి, ఎంపిటిసిలు దస్తగిరి, జగన్మోహన్‌రెడ్డి, శంకర్ నాయుడు, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సంజీవరెడ్డి, మైనార్టీ నాయకులు చాన్‌బాషా, సాహెబ్, జాకీర్, బాబ్జాన్, వైసిపి నాయకులు గజేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, దప్పేపల్లి సిద్దారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రంగారెడ్డి, గోపాల్ రెడ్డి, సుబ్బరాజు, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

స్థాయి మరిచి మాట్లాడితే ఊరుకోం

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి నేతలు తమ స్థాయి మరిచి మాట్లాడితే ఊరుకోబోమని టిడిపి నాయకులు అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, పలువురు వెసిపి నేతలు మాట్లాడిన విధానంపై మంగళవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, పట్టణ క్లస్టర్ ఇన్‌ఛార్జి మిరియాల నాగజ్యోతి, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, ఎస్సీ సెల్ రాష్ట్ర కావ్య, నిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి రేవూరి నరసింహ, తెలుగు మహిళ కాల్వ సంధ్య, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు జడ శివకుమార్ ఘాటుగా స్పందించారు. మర్రి రవి నిబద్ధత కలిగి వుంటే, తాను చెప్పిన మాటలకు కట్టుబడి ఉంటే బలిజిపల్లె గంగమ్మపై ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికలలో అడ్డదారిలో గెలిచిన మర్రి కి మహిళలను గౌరవించడం తెలియదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం, వెంకటసుబ్బయ్య, రెడ్డయ్యనాయుడు, చంద్ర మౌళి, కొండయ్య నాయుడు, కుమార్, శివకుమార్, హరిప్రసాద్, చంద్రశేఖర్, రాజా, చంద్ర శేఖర్, తిరుపాల్, నాజర్, విజయకుమార్, రమణయ్య, నాగార్జున, నరేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ప్రజాశక్తి -సంబేపల్లె (రాయచోటి)

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని సర్పంచ్ అంచల రామ చంద్ర అన్నారు. మంగళవారం మధ్యాహ్నం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు, విద్యా వంతులు, విద్యార్థులు అందుబాటులో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పుస్తక పఠనం విద్యార్థులకు ఎంతో అవసరపడుతుందని తెలిపారు. అనంతరం సంబేపల్లి బ్రాంచ్ గ్రంథాలయం రికార్డ్ అసిస్టెంట్‌రెడ్డి శేఖర్ మాట్లాడుతూ నవంబరు 14 నుంచి 20 వరకు నిర్వహించిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖన పోటీలను నిర్వహించామని పేర్కొన్నారు. ఆయా పోటీలలో ప్రతి ప్రతిభ కనబరిచిన వెంకట రాజేష్, గణేష్ నాయక్, దీపికలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సుండుపల్లి ఎంఇఒ-2 రవీంద్ర నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు ఓబుల్ రెడ్డి, సురేంద్రరాజు, సాయినాథ్ శర్మ, శంకరయ్య పాల్గొన్నారు.

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న నరసింహారెడ్డి, అధికారులు

రాజకీయ కక్షసాధింపు సరికాదు

ప్రజాశక్తి-మదనపల్లె

రాజకీయ కక్ష సాధింపు సరికాదని టిడిపి నాయకులు అన్నారు. స్కిల్‌డెవలప్మెంట్ కేసులో టిడిపి జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం హర్షించదగిన విషయమని తెలిపారు. మంగళవారం అన్నమయ్య సర్కిల్‌లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ ఒక్క ఆధారం కూడా అవినీతి జరిగిందని సిఐడి ఘోరంగా విఫలమైందని తెలిపారు. సిమెంట్స్ డీజే కంపెనీల నుండి డబ్బులు ముట్టినట్టు ఎక్కడా నిరూపితం కాలేదన్నారు. ఏడాదిన్నర కాలంలో మేనేజ్ చేయడానికి చంద్రబాబు నాయుడు ఎటువంటి ప్రయత్నం చేయలేదని జెడ్ ప్లస్ కేటగిరిలో ఉన్న వ్యక్తి దేశం విడిచి వెళ్లే ప్రసక్తే ఉండదని కోర్టు అభిప్రాయ పడిందని తెలిపారు. హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు. చంద్రబాబు వ్యక్తిగత స్వేచ్ఛను హరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నీలకంఠ, ఎస్‌ఎం రఫీ, రామానుజులు, చాణిక్య, తేజ, సోమశేఖర్, బొంబాయి దుర్గా, మేకలరెడ్డి, శేఖర్, సికిందర్, తాజ్‌బాషా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

రోడ్డు పనులను పరిశీలిస్తున్న కల్లూరి రామ్మోహన్‌రెడ్డి

పెద్దూరు కస్పాలో సిసి రోడ్డు ఏర్పాటు

ప్రజాశక్తి-వీరబల్లి

మండల పరిధిలోని డి.రాచపల్లి పంచాయతీ పెద్దూరుకస్పాలో రూ.20లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని సింగిల్ విండో ప్రెసిడెంట్ కల్లూరి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో కొన్ని వీధులలో మట్టిరోడ్లతో ప్రజలు వర్షం పడితే ఇంట్లో నుంచి బయటికి రావాలంటే చాలా ఇబ్బంది పడుతున్నామని స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకవచ్చారని అన్నారు. వెంటనే స్పందించి సమస్యను ఎంపీ మిధున్‌రెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. పెద్దూరుకస్పాలో సిమెంట్ రోడ్లు నిర్మించేందుకు ఎస్‌పి రూ.15 లక్షల నిధులు మంజూరు చేయించారని అన్నారు. సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ఫారెస్ట్ నుంచి వచ్చే వర్షపు నీళ్లు రోడ్డు పైకి రాకుండా పంట పొలాల్లోకి రాకుండా ఒక కల్వర్టు కావాలని జడ్‌పి చైర్మన్ అమర్నాథ్‌రెడ్డిని కోరిన వెంటనే ఆయన స్పందించి రూ.5 లక్షలు కల్వర్టు కోసం మంజూరు చేశారని తెలిపారు. ఈ పనులను మండల ఇంజినీర్ నాగూర్‌బాషా పర్యవేక్షణలో జరుగుతున్నాయని చెప్పారు. సిమెంట్ రోడ్లు కావాలని అడిగిన వెంటనే మంజూరు చేశారని ఎంపీ మిథున్‌రెడ్డి, జడ్‌పి చైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

నిబంధనల ప్రకారమే నియామకాలు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలోని పేరుగాంచిన హెచ్ఎంఎం(ఎయిడెడ్) ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల నియామకాలు జరుగుతాయని కరస్పాండెంట్ దేవ సుందరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్ పోస్టుల నియామకాల పట్ల కొన్ని యూట్యూబ్ ఛానల్‌లలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 450 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రస్తుతం కేవలం ఇద్దరు రెగ్యులర్ ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని అన్నారు. గత దశాబ్ద కాలంగా కొంతమంది అర్హత కలిగిన ఉపాధ్యాయులు జీతాలు లేకుండా వాలంటరీగా పనిచేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా మరో 10 మంది ఉపాధ్యాయులను నియమించుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చారని ఆమేరకు అర్హత కలిగిన వారు 85 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వీరికి ప్రభుత్వమే హాల్ టికెట్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించి ఎంపిక చేస్తుందని ఇందులో పాఠశాల యాజమాన్యం ప్రమేయం ఏమీ ఉండదని పేర్కొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు : సిఐ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలో ఎలాంటి ఆ సాంఘిక చర్యలు జరగకుండా కట్టడి చేస్తామని లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన్ గంగా నాథ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రామాపురం పోలీస్ స్టేషన్‌ను ఆయన సంద ర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగా చర్యలు తీసుకుం టామన్నారు. ఈ విషయంలో తమ సిబ్బంది కఠినంగా వ్యవహరిస్తారని అన్నారు. జాతీయ రహదారిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆయన ఆరా తీశారు. టూవీలర్స్‌లో ప్రయాణం చేసే వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. గ్రామాలలో తమ సిబ్బంది పర్యటిస్తుంటారని ఏ సమస్యలు ఉన్న వెంటనే తమకు ఫోన్ ద్వారా గాని, స్వయంగా గాని సంప్రదిం చాలన్నారు. జాతీయ రహదారిలో వాహనదారులు తమ వాహనాలను అతి వేగంగా నడపకుండా హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదంలో నిబంధనలను పాటి స్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు కొండారెడ్డి, శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు

'ఆడుదాం ఆంధ్ర'కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని సచివాలయాల పరిధిలో ఆడదాం ఆంధ్ర ప్రోగ్రామ్ సంబంధించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి బుధవారం నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపిడిఒ శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. 15 సంవత్సరాలు వయసు నిండిన బాలురు, బాలికలు కబడ్డీ ఖోఖో, బ్యాట్మింటన్, వాలీబాల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో డిసెంబర్ 15 నుంచి 20 వరకు, మండల స్థాయిలో డిసెంబర్ 21 నుంచి జనవరి 4 వరకు నియోజకవర్గ స్థాయిలో జనవరి 5 నుంచి జనవరి 10 వరకు, జిల్లాస్థాయిలో జనవరి 11 నుంచి జనవరి 21 వరకు, రాష్ట్రస్థాయిలో జనవరి 22 నుంచి 26 వరకు జరుగుతాయని తెలిపారు. ప్రతి గేమ్‌కి రెండు జట్లు ఉంటాయని ఒక జట్టుకు కబడ్డీకి 12 మంది, ఖోఖోకు 16 మంది, క్రికెట్‌కు 16 మంది , వాలీబాల్ 12 మంది బ్యాడ్మింటన్ జట్టుకు జట్టుకు ఇద్దరు ఉంటారని చెప్పారు. నియోజకవర్గ పరిధిలో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేస్తారని, క్రీడలపై ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. **నిమ్మనపల్లి :** అడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపిడిఒ శేషగిరిరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంఇఒ నారాయణ, హెచ్ఎం అంజాద్ అలీఖాన్, ఇఒపిఆర్‌డి చలపతిరావు, వ్యాయామ ఉపాధ్యాయులతో కలసి పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 15 నుంచి నెల రోజులపాటు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, క్రికెట్ వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నాదని అన్నారు. గ్రామీణ స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ముందుగా తమ పేర్లను నిమ్మనపల్లి జడ్పీ హైస్కూల్ (తెలుగు) వ్యాయామ ఉపాధ్యాయులు భద్రయ్య వద్ద కానీ, వాలంటీర్ల వద్ద కానీ, నమోదు చేసుకోవాలన్నారు. మరింత సమాచారానికి వ్యాయామ ఉపాధ్యాయులు భద్రయ్యను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిరుపేదల జీవితాల్లో వెలుగులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

అర్హులైన ప్రతిఒక్కరికీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మో హన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పట్టణ అధ్యక్షులు సిఆర్ చిన్నికృష్ణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని రెండవ సచివాలయంలో నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్ ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంల రెండవ సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరించే బోర్డును కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ సచివాలయంలోని ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.24.79 కోట్ల మేర లబ్ధి చేకూరడం జరిగిందన్నారు.వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్...మా నమ్మకం నువ్వే జగన్ అని ప్రజలు నినది స్తున్నారని చెప్పారు. మాటమీద నిలబడే వ్యక్తిగా ఇప్పటికే జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలల్లో ఇప్పటికీ 98 శాతం నెరవేర్చారని చెప్పారు. కులం, మతం ,ప్రాంతం,పార్టీ చూడమని ప్రతి ఒక్కరికి లబ్ధి పొందేవిధంగా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. సచివాలయం కన్వీనర్ జీవి రామకృష్ణ, వరప్రసాద్ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని, నియోజకవర్గ ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గెలిపించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వెల్ఫేర్, విఆర్ఒ, కన్వీనర్లు పాల్గొన్నారు.

రహదారిపై బారికేడ్లు ఏర్పాటు

ప్రజాశక్తి-చిన్నమండెం

బారికేడ్లను ఏర్పాటు చేస్తున్న పోలీసులు

మండల పరిధిలోని మదనపల్లి-రాయచోటి ప్రధాన రహదారిపై ప్రమాదకర ప్రాంతమైన జిల్లా వాండ్లపల్లి గ్రామం వద్ద ఇనుప బారికేడ్లు ఏర్పాటు పోలీసులు తెలిపారు. ఇనుప మ్యారేజ్ గేట్స్ కు రాత్రివేళల్లో మినుగురు పురుగులా వెలుగునిచ్చే లైట్లను అమర్చినట్లు తెలిపారు. గతంలో ఈ ప్రదేశంలో ప్రమాదాలు జరిగి సుమారు నలుగురు మృతిచెందారని తెలిపారు.

భూ హక్కుతో శాశ్వత ప్రయోజనం : 'గడికోట'

ప్రజాశక్తి-రామాపురం

మహిళకు భూ పట్టాను అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ఏళ్ల తరబడి నుంచి భూమి సాగు చేసుకుని హక్కులు లేని రైతులకు, భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీతో శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామాపురంలో జరిగిన అసైన్మెంట్ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తొలివిడతగా 189 పట్టాదారులకుగాను 329.12 ఎకరాల విస్తీర్ణపు భూములుకు పట్టాలు అందచేసి, వాటికి సమగ్రమైన రికార్డులతో అందిస్తున్నారన్నారు. ఇనాం భూములకు సంబంధించి 308 మంది పట్టాదారులకు 296.30 విస్తీర్ణాన్ని రైతులకు పట్టాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం పేదలకు భూ పంపిణీపై చొరవ చూపలేదన్నారు.అన్ని హక్కులుతో ఇస్తున్న భూములను ఎటువంటి పరిస్థితుల్లోనూ అమ్ముకోరాదన్నారు. పట్టాలు పొందువారు అధికారులు కు గానీ, సిబ్బందికి గానీ, దళారులుకు గానీ ఏ ఒక్కరికీ లంచాలు కానీ మామూళ్లు ఇవ్వనవసరం లేదన్నాని చెప్పారు. నిరుపేదలకు సంక్షేమం, అభివృద్ధి, ఆశ్రయం కల్పించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇది పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ స్ఫూర్తితో సిఎం.జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. సచివాలయ,వాలంటరీ వ్యవస్థలతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి సిఎం చేస్తున్నారన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రుల రూపురేఖలు మారాయన్నారు. మండలంలోని ప్రతి చెరువును సాగునీరుతో నింపుతామన్నారు.దళిత వాడల్లో శ్మశాన వాటికలకు స్థలాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలోమాజీ ఎంపిపి గడికోట జనార్దన్‌రెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధరెడ్డి, తహ శీల్దార్ అరవింద్ కిషోర్, వైస్ ఎంపిపిల రవి శంకర్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, స్థానిక సర్పంచ్ నాగభూషన్ రెడ్డి, సూరం వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు వైసిపి పాలన : ఎంపిపి

కలకడ :జెండా ఆవిష్కరిస్తున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

ప్రజాశక్తి-కలకడ

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన అభివృద్ధికి మారుపేరుగా నిలిచిందని ఎంపిపి శ్రీదేవిరవికుమార్ కొనియాడారు. మండలంలోని నడిపిచర్ల పంచాయతీలో నిర్వహించిన జగనన్న ఏ రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుపరిచే ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ముఖ్యమంత్రిగా చరిత్ర పుటల్లో నిల్చుకోవడం ఖాయమన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు చేయనివి, ఈ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమలు పరుస్తూన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ చేసిన మంచి పనులను గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జీ పరమేశ్వర్ రెడ్డి, ఇఒపిఆర్‌డి లతీఫ్‌ఖాన్, కోన సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, ఎంపిటిసి కృష్ణారెడ్డి, ఆర్‌బికె చైర్మన్ హరినాధ రెడ్డి, పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ మోహన్ రాజా, వైసిపి నాయకులు నరసింహ రెడ్డి, బాబురెడ్డి పాల్గొన్నారు. **తంబళ్లపల్లె:** ప్రజలకు అన్ని విధాల మేలు జరగాలన్న రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించుకోవాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కోరారు. కోసవారిపల్లి గ్రామ సచివాలయంలోని వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ విజయలక్ష్మి , వైస్ ఎంపిపి శ్యామలమ్మల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎఇ ఆనంద్ కుమార్, ఎఇ అంజనప్ప , నాయకుల రఘునాథ్, హరీష్, శంకర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి , సుబ్బారెడ్డి,శివారెడ్డి పాల్గొన్నారు. **ములకల చెరువు :** అభివృద్ధికి కేరాఫ్ ఆంధ్రప్రదేశ్ ని మండల వైసిపి కన్వీనర్ మాధవరెడ్డి, జడ్‌పిటిసి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుడుపల్లిలో ఆంధ్ర కు జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల వివరాల బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సారథ్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంపిపి సాయి లీల, ఎంపిడిఒ అశ్విని, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గౌతమ్ స్కూల్ విద్యార్థి

శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి-గాలివీడు

మండల కేంద్రంలోని స్థానిక గౌతమ్ ఇంగ్లీష్ మీడియంస్కూల్ పదవతరగతి విద్యార్థి శ్రీనివాసులురెడ్డి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపకైనట్లు పాఠశాల యాజమాన్యం సింటో ఇమ్మానుయేల్, శైజు థామస్‌లు తెలిపారు. సోమవారం స్కూల్‌గే మ్స్ ఫెడరేషన్ వైఎస్ఆర్ జిల్లా బద్వేల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ విద్యార్థి మదనపల్లిలో జరుగు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. శ్రీనివాసులరెడ్డి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

డాక్టర్ సృజనను సన్మానిస్తున్న ఎంపిపి, వైద్య సిబ్బంది

సమన్వయంతో పనిచేస్తే సత్ఫలితాలు

ప్రజాశక్తి-నందలూరు

సమన్వయంతో పరస్పరం సిబ్బంది, అధికారులు పనిచేస్తే వ్యాధులను ప్రారదోలి మండలానికి మంచి పేరు తీసుకురావచ్చని ప్రభుత్వ వైద్యులు సృజన పేర్కొన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఒ వెంకటనారాయణ అధ్యక్షతన వైద్యులు కార్తీక్ విశ్వనాథ్, శరత్ కుమార్‌ల ఆధ్వర్యంలో డాక్టర్ సృజనకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సృజన సేవలు చిరస్మరణీయమని అన్నారు. డాక్టర్ సృజన మాట్లాడుతూ తాను పనిచేసిన కాలంలో ప్రసవం కోసం ఇతర మండలాల నుంచి నందలూరుకు గర్భిణులువచ్చేవారని, అందుకు సహకరించిన ముగ్గురు స్టాఫ్ నర్సులు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గొబ్బిళ్ళ త్రినాథ్, జిల్లా వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్‌అమీర్, అన్నం నాగేంద్ర, కలీముల్లా ఖాన్, ఆర్ముగం విశ్వనాథ్, పల్లె మాధవి, ఉపసర్పంచ్ ఇబ్బు, విశ్రాంత సిహెచ్ఒ పిల్లి పిచ్చయ్య, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

కులగణన సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-కలకడ

కుల గణన సర్వేపై అవగాహన సదస్సును నిర్వహించినట్లు ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.మండల కేంద్రమైన కలకడ మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల గణన సర్వే చాలా ముఖ్యమైన విషయమని ఇది రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుల మార్పిడి ద్వారా ఏ కులంలో ఎంతమంది జనాభా ఉన్నారనే విషయం తెలుస్తుందన్నారు. మండలంలో పనిచేస్తున్న సచివాలయం ఉద్యోగులు, కార్యదర్శులు, విఆర్ఒలు తప్పనిసరిగా కులగణన సర్వేను నిష్పత్తిపాతంగా చేసి సరైన ఫలితాలు ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తహశీలాల్దార్ ప్రదీప్, ఇఒపిఆర్‌డి లతీఫ్‌ఖాన్, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, కార్యదర్శులు, విఆర్ఒలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. **గాలివీడు :**ఈనెల 27 నుంచి గ్రామ, వార్డు సచివాలయాలు వాలంటీర్ల ద్వారా కులగణన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. సర్వేలో కుటుంబ సభ్యులు అందుబాటులో ఉన్నారా లేరా, జిల్లా, మండలం, కోడ్, కుటుంబ పెద్ద ఆధార్ నెంబరు, కుటుంబ నివాసం ఉంటున్న ఇల్లు, మరుగుదొడ్లు ఉన్నాయా లేవా, తాగునీటి సదుపాయం ఉందా లేదా అనే విషయాలపై అధ్యయనం చేస్తారని చెప్పారు. 8 సంవత్సరాల లోపల ఉన్న వారికి ఇకెవైసి తప్పనిసరిగా చేయించాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి సర్వే పూర్తి చేసిన తర్వాత సిబ్బంది వాలంటీర్ల ద్వారా బయోమెట్రిక్ చేయించుకోవాలన్నారు.

తాగునీటి బోరు కోసం వినతి

ప్రజాశక్తి-కలకడ

మండల పరిధిలోని దర్గా ప్రాంగణంలో బోరువేసేందుకు అనుమతినివ్వాలరని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే చింతల రామ చంద్రరెడ్డి రూ.3.5 లక్షల నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బోరును వీలైనంత తొందరగా వేసి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ కలకడ పంచాయితీకి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షల నిధులు మంజూరయాయని, ఆ నిధులతో మోటారు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్‌బాషా, మొహిద్దీన్ మాసు మలియా, దర్గా కమిటీ సభ్యులు అన్వర్ బాషా, సలీంబాషా, మస్తాన్, అహ్మద్, ఇర్ఫాన్‌బాషా పాల్గొన్నారు.

వాలంటీర్లకు నియామక పత్రాలు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలో కొత్తగా నియాక నియామకమైన వాలంటీర్లకు నియామక పత్రాలు అందించినట్లు ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి అందించారు. మంగళవారం మండల కార్యాలయ సభభవన్‌లో కొత్తగా ఎంపికైన వాలంటీర్లు వీరబల్లె గ్రామపంచాయతీలో క్లస్టర్ నెంబర్3కు శిరీష, సోమవారం గ్రామపంచాయతీలో వడ్డేపల్లి క్లస్టర్ నెంబర్4కు పూజిత, గురప్పగారిపల్లె గ్రామపంచాయతీ క్లస్టర్ నెంబర్14కు లక్ష్మీ ప్రసన్నలు ఎంపి కయ్యారు. వీరబల్లె మండల ఆఫీసులో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా నియమాపత్రాలు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి శ్రీరాములు రెడ్డి, కోనేటి సుబ్బారామరాజు మండల కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

తంబళ్లపల్లి : కన్నె మడుగు పంచాయతీ రెడ్డివారిపల్లెకు చెందిన వసంతరెడ్డి స్థానిక ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ బ్యాంకు కరస్పాండెంట్‌గా s వైఎస్ఆర్ క్రాంతిపథం సంఘమిత్రగా పనిచేస్తూ వారం రోజుల క్రితం మృతి చెందారు. ఇండియన్ బ్యాంక్ కరస్పాండెంట్లు, సహచారకర స్పాండెంట్ వసంత రెడ్డి భార్య యశోదమ్మకు మంగళవారం రూ.వేలు 23వేలు అందించి పరామర్శించారు.

ఆదర్శ పాఠశాలలో కారుణ్య నియామకాలు

ప్రజాశక్తి-కలకడ

ఆదర్శ పాఠశాలలో కారుణ్య నియామకాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ హామీ ఇచ్చినట్లు ఎపి ఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి.చంద్రశేఖర తెలిపారు. విజయవాడలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మోడల్ స్కూల్ పిజిటి , టిజిటిలు పడుతున్న అవస్థలను తెలియజేసినట్లు తెలిపారు. ఆదర్శ పాఠశాలల్లో పని చేస్తూ మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలలో ఒకరికి కారుణ్య నియామకాల కింద ప్రభుత్వం లోని ఏదో ఒక శాఖలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

ఆలయానికి రూ.15 లక్షల విరాళం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భువనగిరిపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రాజంపేట టిడిపి పార్లమెంట్ అభ్యర్థి ఘంటా నరహరి రూ.15 లక్షల విరాళం ప్రకటించారు. మంగళవారం శ్రీ గంటా ఫౌండేషన్ ట్రస్ట్ ప్రతినిధులు మితిలేష్ ఆలయ కమిటీకి అందించారు. ఆలయ ధర్మకర్తలు మాట్లాడుతూ ఇప్పటికే ఘంటా నరహరి తమ ఆలయానికి రెండు లక్షలు విలువ చేసే వెండి కిరీటధారణను, లక్షా16 వేల రూపాయలు అన్నదానానికి అందజేశారని తెలిపారు. రాజగోపురం నిర్మాణానికి రూ.15 లక్షలు అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో టిడిపి రూరల్ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, మాజీ సర్పంచ్ కంబయ్యగారి లక్ష్మీనరసయ్య, ఆలయ ధర్మకర్తలు మన్నేరు లక్ష్మీనరసయ్య, కె.ఎస్.నరసింహ, పూల హరిప్రసాద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వేగవంతం చేయండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

బిసి కుల జనగణను, ఆడుదాం ఆంధ్ర, వికసిత్ భారత్, సంకల్ప యాత్ర,సంక్షేమ పథకాలు బోర్డు,ఏపీ నీడ్స్ జగన్ సర్వే వేగవంతం చేయాలని డిఎల్‌డిఒ లక్ష్మీపతి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు బోర్డు, ఎపి నీడ్స్ జగన్ కార్యక్ర మాలను పకడ్బందీగా నిర్వహించి, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనో హర్, ఎంపిడిఒ శంకరయ్య, తహశీల్దార్ రఫీక్‌అహ్మద్, ఎంఇఒ రెడ్డిశేఖర్, సచివాలయ సర్వేయర్లు, సెక్రటరీలు, విఆర్ఒలు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న ఘంటా నరహరి ప్రతినిధులు

క్రైం కార్నర్

పూల అంగళ్లపై దూసుకెళ్లిన కారు

-నలుగురు మహిళలకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి-పీలేరు

ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపడుతున్న పోలీసులు

కారు అదుపు తప్పి పూలఅంగళ్లపై దూసుకెళ్లిన సంఘటన పీలేరులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మంగళవారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ బయట పూల వ్యాపారం చేసుకొంటున్న అన్న పూర్ణ, అమరావతి, అమృతవర్షిణి, రాణెమ్మల పై కారు దూసుకు వెళ్లడంతో నలు గురు మహిళలు తీవ్ర గాయాలయ్యారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను స్థానికులు ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స అందించారని చెప్పారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా తరలించినట్లు వైద్యులు తెలిపారు. ప్రమాద వివరాలు తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు. కారు భీభత్సంలో మహిళలు గాయపడ్డ సమాచారం తెలుసుకున్న టిడిపి ఇన్‌ఛార్జి నల్లారి కిషోర్‌కు మార్‌రెడ్డి, టిడిపి, జనసేన నాయకులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామ ర్శించారు. పీలేరు సర్పంచ్ జీనత్‌షఫీ ఆసుపత్రికి వెళ్లి గాయపడిన మహిళలను పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.

నిందితుల అరెస్టును చూపుతున్న డిఎస్‌పి మహబూబ్‌బాషా

దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు

- చోరీ కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు : డిఎస్‌పి

ప్రజాశక్తి-సుండుపల్లి

ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాయచోటి డిఎస్‌పి మహబూబ్‌బాషా హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో చిన్నబిడికిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గత నెల 17న రాత్రి వెండి ఆభరణాలు అపహరణపై కేసు నమోదు చేశామన్నారు. ఎస్‌పి కృష్ణారావు ఆదేశాల మేరకు ఎస్ఐ రామకృష్ణారెడ్డి, ఎఎస్ఐ వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్ నరసింహ, మోహన్, దీప్లా నాయక్ సంబేపల్లి శివ రాజేంద్రలు టీమ్‌గా ఏర్పడి సోమవారం రాయవరం క్రాస్ దగ్గర ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన నిందితుల్లో సత్యజిల్లా పూలకుంట చెందిన మల్లప్ప, కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ జిల్లా అమ్మసముద్రంకు చెందిన ఆవుల రామక్రిష్ణ, అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేటకు చెందిన మల్లికార్జునలుగా గుర్తించినట్లు తెలిపారు. వీరు మోటార్ సైకిల్‌లో వచ్చి దొంగతనం చేసి వాటిని తీసుకుని లక్కిరెడ్డిపల్లెలో కుప్పం మల్లికార్జున ఆచారి వద్ద వెండిని కరిగించి అచ్చులుగా చేసినట్లు చెప్పారు. అనేక ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. సెప్టెంబర్ నెలలో నందలూరు మండలం అరవపల్లి రైల్వేస్టేషన్ దగ్గర వినాయకస్వామి గుడిలో గేటు తాళాలు పగలగొట్టి హుండీలో రూ.5వేలు అపహరించారని అన్నారు. వరిక కురవపల్లిలో గంగమ్మ గుడి హుండీలోని రూ.20 వేలు దొంగిలించారని, పీలేరు టౌన్ ప్రభుత్వ ఆసుపత్రి పక్కన అంకాలమ్మ గుడి తాళాలు పగలగొట్టి అమ్మవారి మెడలోని తాళిబొట్టు తీసుకెళ్లారని చెప్పారు. నందలూరు సమీపంలోని శివాలయంలో గుణితాళాలు పగలగొట్టి రూ.4వేలు దోచుకెళ్లారని అన్నారు. వారి నుంచి ఆరు కిలోల నాలుగు వెండి అచ్చులు, ఎనిమిది గ్రాముల మూడు బంగారు తాళిబొట్లు, రూ.పది వేలు నగదు, ఒక పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును చేదించడంలో కీలక పాత్రను పోషించిన హెడ్ కానిస్టేబుల్ నాయక్‌కు రివార్డులను ప్రకటించినట్లు తెలిపారు. రాయచోటి రూరల్ సిఐ తులసిరాం, సుండుపల్లి ఎస్ఐ రామకృష్ణారెడ్డిలను అభినందించారు.

ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వెంగంవారిపల్లె పంచాయతీ బాలినాయునిపల్లి గ్రామ సమీపంలో జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ అన్నారు.

నకిలీ బంగారు అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

ప్రజాశక్తి-మదనపల్లె

నకిలీ బంగారాన్ని నిజమైన బంగారమని నమ్మించి మోసం చేసి డబ్బురాబట్టే అంతర్రాష్ట్ర ముఠాను మదనపల్లి పోలీసులు అరెస్ట్ చేశారని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. మంగళవారం డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌పికృష్ణారావు ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణంలోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో హైదరాబాద్‌సిటీ అత్తాపూర్‌లో నివాసమున్న పల్లె రాజా ఇచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో స్థానిక నక్కలదిన్నె ఆర్చి వద్ద ఏడుగురు ముఠా సభ్యులను అరెస్టు చేశామని తెలిపారు. వారి నుంచి రెండు కేజీలు నకిలీ బంగారు పూసల చైన్లు, 8 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అరెస్టు నిందితుల్లో షికారిపాలెంకు చెందిన రాజా నాయక్ అలియాస్ రాజధాని, చేలూరుకు చెందిన శివక్రిష్ణ, షికారిపాలెం, ఈడిగపల్లికి చెందిన అర్జున్, శివమణి, రాయల్పాడు, అక్కిబిక్కికాలనీకి చెందిన ఎల్.శంకర, బన్నీ, షికారిపాలెం నగిరిమడుగుకు చెందిన బి.సత్యంలు ఉన్నారని తెలిపారు. వీరిపై తెలంగాణ రాష్ట్రం ఇబ్రహీంపట్నంలో నిందితుడు రాజా నాయక్ పరిచయమైనట్లు ఫిర్యాదు వద్ద నుంచి ఫోన్ నెంబర్ తీసుకొని వ్యాపారాలు సాగిస్తూ నేరాలు చేసినట్టు తమ కస్టడీలో నిర్ధారణ అయిందని చెప్పారు. నిందితులను స్థానిక కోర్టుకు హాజరు పరచి రిమాండ్ తరలించినట్లు ఆయన తెలిపారు.సమావేశంలో వన్ టౌన్ సిఐ మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర ముఠా సభ్యుల అరెస్టును చూపుతున్న డిఎస్‌పి కేశప్ప

అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-కలికిరి

మండలంలో మరింత అభివృద్ధికి సహకరించాలని ఎంపిపి వేంపల్లి నూర్జహాన్ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డిని కోరారు. మంగ ళవారం వాయల్పాడు లోని ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో మరింత అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, మండల మైనార్టీ యువ నాయకుడు వేంపల్లి బావాజీ కలిసి కలికిరి మండల అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఈ అభివృద్ధిని ఆదరించాలని కోరారు.